నిర్ణయాత్మక శక్తి బీసీలదే..

కాసాని గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కాంగ్రెస్‌కు బీసీలు బుద్ధి చెప్పాలి



చేవెళ్లలో బీసీలదే నిర్ణయాత్మక శక్తి అని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీలోని కుల సమూహాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా చాటాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బీసీలపై వివక్ష చూపుతూ వస్తున్నదని, అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగానూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని బీసీ నేతలు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. కాసానికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించారని నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నేతలు స్పష్టం చేశారు. **- రంగారెడ్డి, మే 5 (నమస్తే తెలంగాణ)**

కాసానితోనే సమస్యలు పరిష్కారం

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుతాం. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీలుగా గెలుపొందిన ఇద్దరు నాయకులు సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీల్లోకి వెళ్లి ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కాసానితోనే బీసీల సమస్యలు పరిష్కారం. **– కావలి గోపాల్ ముదిరాజ్, సోలీపేట్(షాబాద్)**

బీసీ నాయకుడికే ఓటు వేయాలి

బీఆర్ఎస్ పార్టీలో 50శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి అనేక అభివృద్ధి పనులు చేశారు. బీసీలంతా ఆలోచించి బీసీ నాయకుడికే ఓటు వేయాలి. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలి. **– ఈదుల కృష్ణగౌడ్, బీసీనేత, నాగరగూడ(షాబాద్)**

కాసానితోనే బీసీల అభ్యున్నతి..

కాసాని జ్ఞానేశ్వర్‌తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం ఇందుకు నిదర్శనం. బీసీలను అణచివేయాలని కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలను ఈ ఎన్నికల్లో ఓడించాలి. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– అనంతయ్య ముదిరాజ్, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, గ్రామం సంగెం కుర్దు

బీసీల బలోపేతానికి కాసాని కృషి ..

బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. అగ్ర వర్ణాల రాజకీయ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి. కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తాడు. బీసీలను అవమాన పర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఓటుతో సమాధానం చెబుతాం. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపుతాం. బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిస్తాం. **– మంత్రి వెంకటయ్య, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దేవనూర్, యాలాల**

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. బీసీలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు, బడుగు బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి బీసీల సత్తాను చాటుదాం. **– పి.అనంతయ్య, మత్స్య సహకార సంఘం నాయకుడు, ముజాహిద్‌పూర్, కులకచర్ల మండలం**

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపించాలి

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరింది. రాష్ట్రంలోని బీసీ కులాలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌తోనే సాధ్యం. బీసీలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాసానికి ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలి. లోక్‌సభలో బీసీల గొంతు వినిపించేందుకు ప్రజలు ఆలోచించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలింపించుకోవాలి. **– మతం రాజశేఖర్, మందిపల్, కులకచర్ల**

బీసీలు ఏకం కావాలి..

బీసీలం ఏకం కావాలి. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధిస్తాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీలపై గౌరవం ఉంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసానికి ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆ గౌరవాన్ని కాపాడుకుందాం. బీసీలందరినీ కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తాం. కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని కాసానిని గెలిపిస్తాం. **– శశికుమార్, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు**

కాసాని గెలుపు కోసం కృషి చేద్దాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీల్లో ఉన్న కులాలను ఏకం చేస్తాం. చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. 93 కులాలను ఏకం చేసి బీసీల ఐక్యత కోసం, బీసీలు రాజ్యాధికారం వైపు నడువాలి. బీసీలను అణచివేసేలా మాట్లాడే వారికి తగిన బుద్ధి చెబుతాం. బీసీల ఆత్మగౌరవాన్ని అహంకార పరులకు తాకట్టు పెట్టొద్దు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయం. **– నాగేశ్, యాదవ సంఘం నాయకుడు**

బీసీల ఐక్యతతోనే హక్కులు సాధిస్తాం..

బీసీలంతా ఐక్యతతోనే మన హక్కులను సాధించుకోగలం. చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని సత్తాచాటుదాం. కాంగ్రెస్ నాయకులు బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని గెలిచి చూపించాలని సవాల్ విసరడం హేయమైన చర్య. దీన్ని తిప్పికొట్టేందుకు బీసీలంతా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని తగిన గుణపాఠం చెప్పాలి. **– సుమన్‌గౌడ్, బండ్లగూడ**

ఐక్యతతో ఓటు వేయాలి

బీసీల ముద్దుబిడ్డగా, ఉద్యమ నాయకుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. అలాంటి నేతకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ టికెట్ కేటాయించడం ఆనందంగా ఉంది. ఐక్యతతో బీసీలమంతా కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. కాసాని జ్ఞానేశ్వర్‌తోనే అభివృద్ధి. **–వెంకబోస్, బండ్లగూడ**

బీసీ నాయకుడినే గెలిపిస్తాం

బీసీలు రాజకీయాలకతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలు అందరూ ఐక్యతతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్న చూపు చూసున్నది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెబుతాం. **– వెంకట్, మాదాపూర్**

బీసీలను చిన్న చూపు చూస్తే ఊరుకోం..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల అందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్న చూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. బీసీ నాయకుడు కాసానికి పూర్తి మద్దతు తెలిపి గెలిపించుకుంటాం. **– జీవన్, హఫీజ్‌పేట్**

ఆత్మీయంగా పలకరిస్తూ..

● సోమాజిగూడ, ఖైరతాబాద్‌లో పజ్జన్న ప్రచారం

బీఎస్ మక్తాలో ప్రచారం చేస్తున్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్

రోడ్‌షోలో పాల్గొన్న పద్మారావుగౌడ్, నాయకులు

ఖైరతాబాద్, మే 5 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఆదివారం సాయంత్రం సోమాజిగూడ డివిజన్‌లోని కుందన్‌బాగ్, హరిగేట్, బీఎస్‌మక్తా, ఎంఎస్ మక్తా, రాజ్‌నగర్, ఖైరతాబాద్‌లోని మారుతినగర్, బీజేఆర్‌నగర్ మీదుగా బడా గణేశ్ చౌరస్తా వరకు ఎన్నికల ప్రచార యాత్ర, రోడ్‌షో నిర్వహించారు. పద్మారావు గౌడ్ బస్తీలు, కాలనీల్లో ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా జై పజ్జన్న నినాదాలతో బీఆర్ఎస్ శ్రేణులు హోరెత్తించారు. కార్యక్రమంలో తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నగేశ్, హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కె.ప్రసన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, జాకీర్ హుస్సేన్, బిట్ల శ్రీనివాస్, గజ్జెల ఆనంద్, తాండ్ర మేఘన, తేజా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుకు మద్దతుగా ముమ్మర ప్రచారం

● బోరబండ, బంజారాహిల్స్, హిమాయత్‌నగర్ డివిజన్లలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మధురానగర్ మెథడిస్ట్ చర్చి వద్ద కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రగడ్డ, మే 5: సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం జోరందుకున్నది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచన మేరకు ఆదివారం బూత్‌ల వారీగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. బోరబండ డివిజన్ వినాయకరావునగర్, మధురానగర్, సైట్-3, స్వరాజ్‌నగర్, వీకర్ సెక్షన్, బంజారానగర్ తదితర ప్రాంతాల్లో పజ్జన్నకు మద్దతుగా ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. మధురానగర్‌లో మెథడిస్ట్ చర్చి వద్ద క్రైస్తవులు పజ్జన్నకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

బోరబండ వినాయకరావునగర్‌లో ప్రచారం చేస్తున్న కృష్ణమోహన్ తదితరులు

బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బంజారాహిల్స్ డివిజన్‌లో..

బంజారాహిల్స్ : డివిజన్‌లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్‌తో పాటు డివిజన్ ఇన్‌చార్జి కే.విప్లవ్‌కుమార్, పార్టీ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పద్మారావును గెలిపించాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ బస్తీల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు.

పేదల సంక్షేమమే ధ్యేయం..

హిమాయత్‌నగర్ : పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని మాజీ కార్పొరేటర్ జె.హేమల తయాదవ్, బీఆర్ఎస్ నేత జె.బాబుయాదవ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం హిమాయత్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పజ్జన్న గెలిస్తేనే సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలమ్మ, సయ్యద్ బిన్ ఖార్వన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయం..



మణికొండ పంచవటి కాలనీలో ప్రచారం చేస్తున్న రామకృష్ణారెడ్డి, మల్లేశ్, తదితరులు

మణికొండ, మే 5: ప్రజల అండదండలతో బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ అన్నారు. ఆదివారం మణికొండ పంచవటి కాలనీలో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్లలో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదన్నారు. చేవెళ్ల గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు సీతారాంధూళిపాళ, బీఆర్ఎస్ నాయకులు బుద్దోల్ శ్రీరాములు, నవీన్ కుమార్, కావ్యశ్రీరాములు, శైలజావినోద్, బషీర్, లక్ష్మీనారాయణ, రామసుబ్బారెడ్డి, లక్ష్మణ్‌రావు, నరేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పార్టీలతో తెలంగాణకు తీరని అన్యాయం

శంషాబాద్ రూరల్ : జాతీయ పార్టీలతో తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని శంషాబాద్ ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వీరాజు అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నగోల్కొండ, పెద్దగోల్కొండ గ్రామాల్లో వారు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కే చంద్రారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంటే నేటి కాంగ్రెస్ పాలనలో కరువు విలయతాండవం చేస్తున్నదని విమర్శించారు.

మైలార్‌దేవ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్, నాయకులు

మరోవైపు బీజేపీ నాయకులు కేవలం దేవుడి పేరుతో ఓట్లు వేయించుకోవాలని చూస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి, బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలంమోహన్, బీఆర్ఎస్ నాయ కులు నీరటి రాజుముదిరాజ్, మోహన్‌రావు, సహకార సంఘం చైర్మన్ సతీశ్, ఎంపీటీసీ యాదగిరి, శ్రీకాంత్ గౌడ్, స్వరూపగౌడ్, శ్రీనివాస్, నీరటి రాజు, సహదేవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌కు భారీ మెజార్టీ ఖాయం..

మైలార్‌దేవ్‌పల్లి : బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి, బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపు ఖాయమని పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తుందన్నారు. ఓటర్లకు కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాఘవేందర్, రామయాదవ్, గుమ్మడి కుమార్, రాముగౌడ్, వజ్రమ్మ, శరణమ్మ, రఘుయాదవ్, ఖలీల్, నర్సింగ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు



శంషాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వీరాజు, బీఆర్ఎస్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, మే 5: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేదలకు అల్పాహారం, అన్నదానం చేశారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్‌గౌడ్ భారీ కేక్ కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ప్రజల మనిషిగా మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్, రాముయాదవ్, రాముగౌడ్, రఘుయాదవ్, గుమ్మడి కుమార్, సికిందర్ పాల్గొన్నారు.

చిన్నగోల్కొండలో..

శంషాబాద్ రూరల్ : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం మండలంలోని చిన్నగోల్కొండ గ్రామంలో భారీ కేక్‌కట్ చేశారు. శంషాబాద్ ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వీరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కే చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంషాబాద్ జిల్లా కార్యాలయంలో..

మైలార్‌దేవ్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్‌దాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

శంషాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, పట్టణాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, మాజీ సర్పంచ్ సిద్ధులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలేశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్, మే 5 : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

సెల్‌ఫోన్ చోరీ

వెంగళరావునగర్, మే 5 : ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం నడిచి వెళ్తున్న మహిళా ఉద్యోగి చేతుల్లోంచి ఆగంతకులు సెల్‌ఫోన్ లాక్కుపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన ఎన్.శ్వేత ఎస్ఆర్ నగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఉంటూ అమీర్‌పేట మెట్రోస్టేషన్‌లో పనిచేస్తున్నది. ఆదివారం ఉదయం మెట్రోస్టేషన్‌కు నడిచి వెళ్తుండగా మైత్రీ బార్ వద్ద బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు ఆమె చేతిలోని సెల్‌ఫోన్ లాక్కుని పరారయ్యారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అర్హులంతా ఓటు వేయాలి



మణికొండ మహాత్మాగాంధీ పార్కులో ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బండ్లగూడ జాగీరు కమిషనర్ శరత్‌చంద్ర

మణికొండ, మే 5: లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లంతా ఓటు వేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ పార్కులో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, వేష, భాష, కులమత వర్గ ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రజాస్వామ్య బద్ధంగా మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అల్కాపూర్ అధ్యక్షుడు వంశీ, ఆల్ కాలనీ ఫెడరేషన్ కార్యదర్శి ఆంజనేయులు, దిలీప్ కక్కడ్, తదితరులు పాల్గొన్నారు.

9 వరకు సిల్క్ అండ్ కాటన్ వస్త్ర ప్రదర్శన



చీరలను ప్రదర్శిస్తున్న నటి సౌమ్యజాను

వెంగళరావునగర్, మే 5 : క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుజరాత్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన ఆరు రోజుల సిల్క్ అండ్ కాటన్ ఫ్యాబ్ ఆఫ్ ఇండియా వస్త్ర ప్రదర్శనను ఆదివారం టాలీవుడ్ వర్ధమాన నటి సౌమ్యజాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్ హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికీ వాటికి పన్నె తగ్గలేదన్నారు.

నిర్వాహకులు జయేశ్ మాట్లాడుతూ మే 9 వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. దేశంలోని 14 నగరాల చేనేతకారులు, చేతి పనిబృందాలు తమ సిల్క్, హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 70 వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్..

జూబ్లీహిల్స్, మే 5 : ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగుతున్నది. పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎన్నికల సిబ్బంది ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ నయీమోద్దీన్‌తో పాటు పలువురు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. సోమవారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో రెండో విడత హోమ్ ఓటింగ్ చేపట్టనున్నట్లు ఏఆర్ఓ, ఖైరతాబాద్ తాసీల్దార్ నయీమోద్దీన్ తెలిపారు. అర్హులంతా వినియోగించుకోవాలని సూచించారు.

ఓటు ప్రాధాన్యతపై 5కె రన్..

జూబ్లీహిల్స్, మే 5 : యూసుఫ్‌గూడ కోట్లవిజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారం ఓటు ప్రాధాన్యతపై 5 కె రన్ ప్రారంభించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ నోడల్ ఆఫీసర్, యూసీడీ డీపీఓ వెంకటకిషన్ రావు ఆధ్వర్యంలో 5కె రన్‌ను, సర్కిల్‌లోని కృష్ణకాంత్ పార్కులో 'స్వీప్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిగ్ ఎఫ్ఎం రేడియో జాకీ శేఖర్ భాషా, సీఓలు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు అమ్ముకుంటే ఐదేండ్లు అధోగతే..

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రసాద్, విజయశంకరస్వామి, సత్యనారాయణ తదితరులు

ఖైరతాబాద్, మే 5 : ఓటును అమ్ముకుంటే ఐదేండ్లు అధోగతి పాలవుతామని జై భారత్ గ్రేటర్ హైదరాబ